క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి అర్బన్: వేసవిని దృష్టిలో ఉంచుకుని రోగు సౌకార్యర్థం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం ప్రారంభించారు. వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రామలక్షుమ్మ, వైద్యుడు యస్దాన్, సిబ్బంది, జెడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల జీవితాల్లో వెలుగు



వృద్ధురాలికి నవరత్నాల పథకాల కరపత్రం అందజేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపారని వైఎస్సార్సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలోని క్రిష్ణాపురం జీరో రోడ్డులో పర్యటించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న సీఎం వైఎస్.జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్ చిన్న నాగిరెడ్డి, వక్ఫ్‌బోర్డు కార్యదర్శి బాబా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ జయంతి

గుంతకల్లుటౌన్/గుత్తి: గుంతకల్లులోని బీఎస్ఎస్ కాలనీలో ఉన్న మార్కండేస్వామి ఆలయంలో జయంత్యుత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గుత్తి పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో మార్కండేయ నగర్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

'క్షేత్రస్థాయి అధ్యయనం తప్పనసరి'

గుంతకల్లు: డిగ్రీ విద్యార్థులకు క్షేత్రస్థాయి అధ్యయనం తప్పనసరి అని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ అన్నారు. సోమవారం కళాశాలలో వైవా వోస్ కార్యక్రమం ప్రారంభించారు. నియోజకవర్గంలోని మూడో సంవత్సరం బీఏ, బీకాం, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీబీఏ చదివే విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రాజెక్టు రిపోర్టు ఆధారంగా మూల్యాంకనం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలు ఆధారంగా మార్కులు కేటాయించి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి పంపుతున్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంటర్న్ షిప్ నోడల్ అధికారి డాక్టర్ వరప్రసాద్, పీఆర్ఓ బసెట్టి క్రిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి



తాడిపత్రి: జగనన్న కాలనీలో ఇల్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



యాడికి: లబ్ధిదారులకు పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్/యాడికి: వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ ఇంట్లో మంచి జరిగివుంటే మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. సోమవారం తాడిపత్రి మండలంలో తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డితో కలసి ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. సజ్జలదిన్నె, ఆలూరు, బ్రాహ్మణపల్లి, అయ్యవారిపల్లి తదితర గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. పట్టణ సమీపంలోని అనంతపురం ప్రధాన రహదారి నుండి ఆటో నగర్ మీదుగా కడప రోడ్డు వరకూ రూ.20కోట్లతో నిర్మించిన బైపాస్ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం సజ్జలదిన్నె గ్రామ సమీపంలోని వైఎస్సార్ గ్రామీణ పార్కులో అల్ట్రాటెక్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఐ లవ్ తాడిపత్రి లోగో బోర్డును ప్రారంభించారు. అలాగే ఆలూరు గ్రామంలోని జగనన్న కాలనీలో నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా దాదాపు 60 మంది లబ్ధిదారులకు చెందిన గృహాలను ప్రారంభించారు. అయ్యవారిపల్లిలో రూ.17 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం బ్రాహ్మణపల్లి జగనన్న కాలనీలో దాదాపు 40 మంది లబ్ధిదారుల గృహాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీపీ సరస్వతి, సర్పంచ్‌లు నీరజ, హనుమంతరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుబ్బయ్య, ఎంపీటీసీ పవన్ కుమార్‌రెడ్డి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ జావేద్‌ఖాద్రీ, రూరల్ కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు ఆలూరు రామచంద్రరెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి, ఆలూరు రామేశ్వరెడ్డి, అయ్యావారిపల్లి రామ్మోహన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి శివారెడ్డి, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, బాలరాజు, రాజు, విజయ్‌కాంత్‌రెడ్డి, ఆలూరు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలచెరువులో ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ

యాడికి మండలంలోని మోడల్ స్కూల్ ఎదురుగా తూట్రాళ్లపల్లె పంచాయతీలోని 5 ఎకరాల్లో, రాయలచెరువు, కూర్మాజీపేట, రామరాజుపల్లె గ్రామాల్లో 118 మంది నిరుపేదలకు మంజూరైన ఇళ్ల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పంపిణీ చేశారు. రాయలచెరువు, తూట్రాళ్లపల్లె సర్పంచులు తలారి అరుణ, సంజీవరాయుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. 67వ జాతీయ రహదారిలో అన్ని సౌకర్యాలు కల్పించి లే అవుట్లలో పట్టాలు అందిస్తున్నామని, లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మనందరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే వెంకటరామిరెడ్డి, రాయలచెరువు ఉప సర్పంచు ప్రవీణ్ కుమార్ యాదవ్, నాయకులు నాగేష్, రషీద్, సుబ్బయ్య, జిలాని, రవికాంత్ చౌదరి, శివయ్య, ఉపేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిక

మండలంలోని పిన్నేపల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం మండలంలోని రాయలచెరువులోని లే అవుట్‌ల వద్ద ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే వైఎస్సార్సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పిన్నేపల్లె గ్రామానికి చెందిన శేఖర్, రామచంద్ర, సురేష్, కంబగిరి స్వామి, శివక్రిష్ణ, బొజ్జన్న, మధు, చంద్రశేఖర్, చంద్రమౌళి, రాజ్‌కుమార్, నరసింహ, సునీల్, ఆదిశేషయ్య, కంబన్న, రవి, వీరశేఖర్, రాఘవేంద్ర, తిరుపతయ్య తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

నేత్రపర్వం... బాలోత్సవం



మాట్లాడుతున్న షమీమ్ షఫీవుల్లా

అనంతపురం కల్చరల్: చిన్నారుల సృజనకు అద్దం పడుతూ మూడురోజుల పాటు సందడిగా సాగనున్న బాలోత్సవం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆనందోత్సాహాలతో చిన్నారులు సందడి చేశారు. తొలిరోజు బాలల పండుగను చిన్నారులతో కలసి బాలోత్సవ్ కమిటీ చైర్‌పర్సన్ షమీమ్ షఫీవుల్లా, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, కర్రసాము, జానపద, శాస్త్రీయ నృత్యాలు, సైన్సు ఎగ్జిబిషన్, శాస్త్రీయ సంగీతం, బొమ్మలు చేయడం వంటి పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సృజనను చాటుకున్నారు.

బాలల మనోవికాసం అవసరం

ఆటపాటలతో సాగాల్సిన బాల్యాన్ని చిదిమేస్తున్నారని, మార్కులు, ర్యాంకుల గోల వారి స్వేచ్ఛను హరించరాదని తల్లిదండ్రులకు బాలోత్సవ కమిటీ చైర్మన్ షమీమ్ షఫీవుల్లా, ముఖ్యఅతిథులు సూచించారు. జెండావిష్కరణ అనంతరం భారతరత్న స్వామినాథన్ పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై జరిగిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, బాలోత్సవ్ రాష్ట్ర నాయకులు రామరాజు, నాట్యాచార్యులు సంధ్యామూర్తి, పట్నం శివప్రసాద్, జిలాన్‌బాషా, నబీరసూల్, ఎల్కేపీ అధ్యక్ష కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, గాజుల పద్మజ, డాక్టర్ ప్రసూన, డాక్టర్ గేయానంద్, యోగా గురువు కటకం కృష్ణవేణి, బాలోత్సవ్ ప్రతినిధులు ఐద్వా సావిత్రి, శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు. భాష పట్ల మమకారం, కళల పట్ల అనురక్తి, క్రీడలు, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా బాలోత్సవాన్ని నిర్వహిస్తుండడం ఆనందదాయకమన్నారు. సెల్‌ఫోన్లకు, కంప్యూటర్లకు పరిమితం అయిపోతున్న చిన్నారులు అందులో మంచిని గ్రహించి భవితను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. న్యాయనిర్ణేతలుగా కత్తి విజయ్‌కుమార్, సాధుశేఖర్, ఎల్ఆర్ వెంకటరమణ, రియాజుద్దీన్, నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, మధురశ్రీ వ్యవహరించారు.

సజావుగా మండల సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి

యాడికి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో సోమవారం సాధారణ మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. విద్య, వైద్యం, పశు వైద్యం, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, స్త్రీ శిశు సంక్షేమం తదితర అభివద్ధి ప్రణాళికలపై ఆ శాఖల అధికారులు చదివి వినిపించారు. యాడికిని కరువు మండలంగా ప్రకటించడంతో రబీ సీజన్‌లో ఈ క్రాప్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికను తయారు చేస్తున్నామని ఏఓ మహబూబ్‌బాషా తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలను తయారు చేసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవరాజు తెలిపారు. యాడికి నం:4 ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్‌ను ఎంపీపీ ఆదేశాల మేరకు పూర్తి చేస్తామని ఎంఈఓ కాశెప్ప తెలిపారు. విద్యుత్ సరఫరా సక్రమంగా చేస్తామని ఏఈ రాజారావు అన్నారు. ఎంపీడీఓ సావిత్రి, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, డీటీ బాలమ్మ, ఎంపీడీఓ సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏపీఓ రమేష్, ఏపీఎం చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హుసేనమ్మ, పీఆర్ ఏఈ ఆదినారాయణ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పగటి వేషగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: బాబూ ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట ప్రజల్ని మోసం చేయడానికి ఇంటింటికీ తిరుగుతున్న పగటి వేషగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి కథలగేరి మారెమ్మ ఆలయం వద్ద కౌన్సిలర్ సి.పెద్ద వెంకటేశ్వర్లు అధ్యక్షతన 'మన 12వ వార్డు నాడు-నేడు' పేరుతో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలనలో 12వ వార్డులో రూ.24 కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశామని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు. జగనన్న లేఅవుట్లలో 180 మందితో పాటు ఆఫ్‌లైన్ కింద 75 మంది పేదలకు పట్టాలిచ్చామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని చేసి చూపిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం వార్డులో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ఫోటోలతో కూడిన నాడు-నేడు పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వార్డు కౌన్సిలర్ సి.పెద్ద వెంకటేశ్వర్లు, వార్డు ఇన్‌చార్జ్ సి.ఎల్లప్ప, కౌన్సిలర్లు సుధాకర్, రంగమ్మ, నాయకులు మల్లికార్జున శాస్త్రి, దశరథరెడ్డి, ఫ్లయింగ్‌మాబు, దేవేంద్రప్ప, వెంకటేష్, మస్తాన్, సి.హరి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరిగింపులకు వెళ్లి వస్తూ తిరిగిరాని లోకాలకు..

అగళి/రొళ్ల/మడకశిర: పెళ్లి తిరిగింపులకు వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. అంతవరకూ పెళ్లి ముచ్చట్లు చెప్పుకుంటూ సంతోషంగా గడిపిన వారు బంధువుల కళ్లముందే కన్ను మూశారు. అగళి సమీపంలో పెళ్లి బృందంతో వెళ్తున్న బొలెరోను సిమెంట్ లారీ ఢీ కొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే..రొళ్ల మండలం దాసప్పపాళ్యం చెందిన మంజునాథ్‌కు కర్ణాటక ప్రాంతం శిర తాలూకా హంచ్చగిరేనహళ్లి చెందిన తేజశ్వినికి శిర సమీపాన మరడిగుడ్డ రంగనాథస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వివాహం జరిగింది. సాయంత్రం దాసప్పపాళ్యం గ్రామం నుంచి అమ్మాజమ్మ(33), కాంతరాజు(39), గోవిందప్ప(72)తో పాటు మరో 20 మందికి బొలెరో వాహనంలో హంచ్చగిరేనహళ్లి గ్రామంలోని వధువు ఇంట్లో జరిగిన పెళ్లి తిరిగింపు వేడుకలకు వెళ్లారు. అక్కడ కార్యక్రమం ముగిశాక రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. వీరి వాహనం ఆదివారం అర్ధరాత్రి అగళి మండలం ఇరిగేపల్లి గ్రామం వద్దకు రాగానే మలుపు వద్ద శిర వైపు వెళ్తున్న సిమెంట్ లారీ బలంగా ఢీకొంది. ఈ ఘటనలో అమ్మాజమ్మ, కాంతరాజు, గోవిందప్ప అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఈరక్యాతరాయప్ప, నాగన్న పరిస్థితి విషమంగా ఉండడంతో బెంగళూరు నిమాన్స్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గౌరమ్మ, రాఖీ, నరసింహమూర్తి, రాధమ్మ, కమలమ్మ, అక్కమ్మ, సుమక్క, జగన్నాథ్, అనిల్ మరికొందరిని హిందూపురం, తుమకూరు, బెంగళూరు ఆస్పత్రులకు తరలించారు. విషయం తెలుసుకున్న అగళి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను మడకశిర ఆస్పత్రికి తరలించారు. అమ్మజమ్మ భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ మనోహర్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఎస్పీ మాధవరెడ్డి, డీఎస్పీ బాజీ జాన్ సైదా పరిశీలించారు. అలాగే రోడ్డు ప్రమాదం మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

గుంతకల్లు: పట్టణ శివారులోని దోనిముక్కలరోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం నిర్మాణానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి వేదపండితులు, అర్చకులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే పనులు ప్రారంభించారు. కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మాజీ చైర్మన్ జి.దేవేంద్రప్ప, యువజన విభాగం నాయకుడు సందీప్‌రెడ్డి, రామస్వామి గుడి ట్రస్ట్ బోర్డు సభ్యుడు మల్లికార్జునశాస్త్రి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పి.కృష్ణమాచారి, రామాచారి, కృష్ణచారి, ఆనందచారి, సిరసప్ప, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంపత్‌ఆచారి, ఆదినారయణ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఎస్ఐగా షేక్ గౌస్‌బాషా



తాడిపత్రి అర్బన్: తాడిపత్రి అర్బన్ ఎస్ఐగా షేక్ గౌస్‌బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గౌస్‌బాషాను ఉన్నతాధికారులు తాడిపత్రి అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు స్వీరించిన అనంతరం ఆయన డీఎస్పీ సీఎం గంగయ్య, సీఐ మురళీకృష్ణను కలిశారు.

రూ.5.78 లక్షలు పలికిన టెంకాయల వేలం

గుత్తి రూరల్: తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో ఏడాది పాటు టెంకాయల విక్రయానికి సోమవారం నిర్వహించిన వేలం రూ.5.78లక్షలు పలికినట్లు ఈఓ దేవదాసు, ఇన్‌స్పెక్టర్ రాణి తెలిపారు. ఈ నెల 27 నుంచి ఏడాది పాటు ఆలయ ఆవరణలో టెంకాయల విక్రయానికి వేలం నిర్వహించగా ప్రొద్దుటూరుకు చెందిన సరస్వతి రూ.5.78లక్షలకు పాడి వేలం దక్కించుకుంది. అలాగే ఈ నెల 18 నుంచి 26 వరకూ జరిగే రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు టెంకాయల విక్రయానికి రూ.4.22 లక్షలకు ప్రొద్దుటూరుకు చెందిన నవీన్‌కుమార్ వేలం దక్కించుకున్నాడు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకుడు పురుషోత్తం యాదవ్, సిబ్బంది రామకృష్ణ, బాలు మోహన్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటరే కీలకం

గుంకతల్లు: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో 'ప్రజాప్రతినిధుల ఎంపికలో పేపర్ బ్యాలెట్లు, ఈవీఎంలు.. ఓటర్ ఎటు వైపు' అను అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి, కౌన్సిలర్ వై.సుధాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటరే కీలకమన్నారు. పేపర్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించడం ఖర్చుతోపాటు సమయం వృథా అవుతుందనే ఉద్దేశంతో టెక్నాలజీలను ఉపయోగించి ఈవీఎంలు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఓటర్లు కూడా ఈవీఎంల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, అధ్యక్షుడు వి.గంగరాజు, దొల్తాపురం ప్రభాకర్ (కాంగ్రెస్), వీరభద్రస్వామి (సీపీఐ), దాసరి శ్రీనివాసులు (సీపీఎం), అశోక్ (టీడీపీ), కోరి చంద్రశేఖర్ (ఆమ్ ఆద్మీ), పురుషోత్తం (జనసేన), శ్రీదేవి (బీజేపీ) తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

పెద్దవడుగూరు: మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తహసీల్దార్ ఆర్.శేషారామ్‌సింగ్ అన్నారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కాశేపల్లి, మిడుతూరు, గుత్తిఅనంతపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఘనంగా మాఘ మాస పూజలు



తాడిపత్రి: అలంకరణలో బుగ్గ రామలింగేశ్వరుడు

తాడిపత్రి అర్బన్/శింగనమల/పామిడి: తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాలో మొదటి సోమవారం మాఘ మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గార్లదిన్నె: మండలంలోని కొప్పలకొండ వద్ద పెన్నానదిలో నుంచి సోమవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. నిందితులు మధు, సాయికుమార్‌పై కేసు నమోదు చేశామన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

యల్లనూరు: మండలంలోని బుక్కాపురంలో సోమవారం ఎస్ఐ గిరిబాబు ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఇంట్లో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న వెంకటరామయ్య అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని నుంచి 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ గిరిబాబు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం

పెద్దపప్పూరు: తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి చొరవతో ఎట్టకేలకు నామనాంకపల్లి గ్రామస్తుల దాహం తీరనుంది. గడప గడపకూ మన ప్రభుత్వం, ప్రజా సంక్షేమ పాదయాత్రలో నామనాంకపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డికి అప్పట్లో తాగునీటి సమస్య ఉందని నూతన బోరు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు సర్పంచు అశ్వని సోమవారం బోరు వేయించగా పుష్కలంగా నీరు పడ్డాయి. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

కాశినాయన ప్రతిష్ఠోత్సవం ప్రారంభం

పెద్దపప్పూరు: మండలంలోని అశ్వత్థ నారాయణస్వామి క్షేత్ర సమీపంలోని పెన్నానది ఒడ్డున రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కాశిరెడ్డి నాయన,శివాలయం ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం ప్రారంభించారు.వేదపండితులు తొలిరోజు శాంతిపూజలు, హోమం చేశారు.మంగళవారం సాయంత్రం కాశిరెడ్డినాయన, శివలింగాలను గార్లదిన్నె ఊరేగించి బుధవారం తెల్లవారుజామున ప్రతిష్ఠ చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేస్తామన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు సచివాలయాలు, ఆర్బీకేలు ప్రారంభం

యాడికి: మండలంలోని కమలపాడు, యాడికి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నూతన సచివాలయాలు, ఆర్బీకేలు ప్రారంభించనున్నారు. ఉదయం గం8.30కమలపాడు గ్రామంలోని నూతన గ్రామ సచివాయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. గం 9లకు యాడికి మండల కేంద్రంలోని 2, 3 గ్రామ సచివాల యాలు, ఆర్బీకేను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించనున్నారు. కార్యక్రమాలకు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఎమ్మెల్యే కార్యా లయ ప్రతినిధులు కోరారు.

నేడు 'ఆరోగ్య సురక్ష'

గార్లదిన్నె: మండలంలోని మర్తాడు-1 గ్రామ సచివాలయంలో మంగళవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య సోమవారం తెలిపారు వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

పెద్దవడుగూరు: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం మండల ంలోని కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

స్కేటింగ్ విద్యార్థులకు స్వాగతం

గుత్తి: తాడిపత్రి రమణ మహర్షి అనాథాశ్రమం విద్యార్థులు ఏడుగురు ఏకధాటిగా 750 కిలోమీటర్లు స్కేటింగ్ చేపట్టారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు స్కేటింగ్ ప్రారంభమైంది. గుత్తికి చేరుకున్న స్కేటింగ్ బృందం విద్యార్థులకు గాంధీ సర్కిల్ వద్ద స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంఈఓ రవి నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్, కేఎస్‌కే విద్యా సంస్థల అధినేత సునీల్‌కుమార్, యోగా మాస్టర్ రామకృష్ణ, సీనియర్ లెక్చరర్ జయరంగారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీ విద్యార్థినికి సత్కారం

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న నజ్మాస్ సహర్ ఇటీవల న్యూ ఢిల్లీలో జరిగే పరేడ్‌లో పాల్గొంది. దీంతో కళాశాల యాజమాన్య విద్యార్థినిని సన్మానించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ మాట్లాడుతూ దేశ రాజధానిలో నిర్వహించిన పరేడ్‌లో పాల్గొని జిల్లాకు, కళాశాలకు పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చిందన్నారు.

బీజేపీ నేత పుండరీకాక్షరెడ్డి మృతి



పుండరీకాక్షరెడ్డి (ఫైల్)

అనంతపురం టవర్‌క్లాక్: బీజేపీ సీనియర్ నేత పుండరీకాక్షరెడ్డి (81) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. అనంతపురంలోని కోవూరు నగర్‌లో ఉన్న పుండరీకాక్షరెడ్డి స్వగృహంలో ఆయన మృతదేహానికి ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. యాడికి మండలం కేశవనాయుడుపేటలో జన్మించిన పుండరీకాక్షరెడ్డి 1972లో అనంతపురం పట్టణ జన సంఘ్ కార్యదర్శిగా పనిచేశారు. 1976లో దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు 21 రోజుల పాటు జైలు శిక్ష అనుభవించారు. 1981, 88లో బీజేపీ తరపున ఎర్రనేలకొట్టాల కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 1976 నుంచి 2006 వరకూ జిల్లాలో బీజేపీ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయన మృతి బీజేపీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దుకుంట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు ఆత్మరామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, న్యాయవాది విఠల్, వైఎస్సార్సీపీ నాయకులు అనంత చంద్రారెడ్డి, గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు రామచంద్రయ్య, గోవర్ధన్, రత్నమయ్య, ఫయాజ్, చలపతి, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, శ్రీనివాసులు తదితరులు పుండరీకాక్షరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'పోలీసు స్పందన'కు 140 వినతులు

అనంతపురం: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 140 వినతులు అందాయి. అర్జీదారులతో ఎస్పీ అన్బురాజన్ స్వయంగా మాట్లాడి, సమస్య తెలుసుకున్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి




మహిళలకు 'వైఎస్సార్ ఆసరా' మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి, కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలు

- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. వైకేపీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నక్కనదొడ్డి గ్రామంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గుంతకల్లు మండలానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6.14 కోట్ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు డ్వాక్రా అక్కచెల్లెమ్మలను రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన జగనన్న మాట నిలబెట్టుకున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఒక్క గుంతకల్లు మండలానికే రూ.24.59 కోట్లను చెల్లించిన విషయాన్ని డ్వాక్రా మహిళలు గుర్తించుకోవాలన్నారు. మహిళా సంక్షేమానికే జగనన్న పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు ఈ సారి 'బాబు షూరిటీ మీ భవిష్యత్తుకు గ్యారెంటీ'అంటూ మరోసారి మిమ్మల్ని నమ్మించి మోసం చేసేందుకు సిద్ధం అవుతున్నాడని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయన మాయమాటలు విని మోసపోవద్దన్నారు. మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పిస్తూ, అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, మాజీ చైర్మన్ దేవేంద్రప్ప, పార్టీ మండల కన్వీనర్ మోహన్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, ఈఓఆర్డీ నరసింహులు, వైకేపీ ఏపీఎం వీరాస్వామి, వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ రవీంద్రబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటిల్లిపాదీ లబ్ధి పొందాం



నిరంతరం ప్రజల గురించే ఆలోచించే ముఖ్యమంత్రి దొరకడం నిజంగా మేం చేసుకున్న అదృష్టం. జగనన్న ఆసరా ద్వారా చెప్పినట్టుగానే రుణమాఫీ చేసి నాకు లబ్ధి చేకూరిస్తే, మా అవ్వకు నెల నెలా క్రమం తప్పకుండా పింఛన్, వైస్సార్ చేయూత పథకం ద్వారా మా అత్తకు, అమ్మ ఒడి ద్వారా పిల్లలకు ఇలా కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సొంతం. – మాధవి, నెలగొండ

సీఎం జగన్‌కు అండగా ఉంటాం



రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందంగా ఉందంటే అది కేవలం జగనన్న పుణ్యమే. ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు మంచి చేస్తున్న జగనన్న మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారు. 'వైఎస్సార్ ఆసరా' ద్వారా రుణమాఫీ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలు స్వయం శక్తితో ఎదిగి కుటుంబాలకు పెద్ద దిక్కుగా మారారంటే అది కేవలం జగనన్న చలవే. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు అండగా ఉంటాం. – వరలక్ష్మి, వైటీ చెరువు

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట



నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, సమన్వయకర్త వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఏపీ ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. సాంబశివారెడ్డి మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు జగనన్న ప్రభుత్వం దేశ చరిత్రలో అరుదైన గౌరవాన్ని కల్పించిందన్నారు. 2019 ముందు నాయీ బ్రాహ్మణులకు చంద్రబాబు నాయుడు నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ నాయకులను నిలదీయాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు జగనన్న చేదోడు కింద సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారన్నారు. మరోసారి జగనన్నను సీఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం 110 మంది నాయీ బ్రాహ్మణులకు గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లను ఆలూరి సాంబశివారెడ్డి, వీరాంజనేయులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రసాద్, నాయీ బ్రాహ్మణులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు



నవరత్న పథకాలను వివరిస్తున్న సమన్వయకర్త వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని శింగనమల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి, రేకులకుంట, వడియంపేట, పొడరాళ్ల, బొట్లో కొత్తపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయంగా, సామాజికంగా ఎంతో లబ్ధి చేకూర్చారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వంద శాతం అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి సీఎంగా వైఎస్ జగనన్నను చేసుకోవాలన్నారు. జెడ్పీటీసీ భాస్కర్,, మండల కన్వీనర్ అంకే నరేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్లు వరికూట కాటమయ్య, సాకే లక్ష్మి నారాయణ, అనంత వెంకటరెడ్డి, సర్పంచులు రమేష్, ఎర్రిస్వామి, కాటమయ్య గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవాగఢ్ సందర్శన

గుత్తి రూరల్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ సేవాగఢ్‌లోని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని సోమవారం కాశిరెడ్డి నాయన ప్రియ శిష్యుడు గణపతి నాయన దర్శించుకున్నారు. ఆయనకు ట్రస్టు సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకుడు మారుతీ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి గణపతి నాయనకు తీర్థ ప్రసాదాలను అందించారు. సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు కాశిరెడ్డి నాయన ఆశ్రమం తరఫున జరిగే అన్నదాన కార్యక్రమానికి స్థలాన్ని గణపతి పరిశీలించారు.

BEFORE THE HON'BLE 2nd ADDL CIVIL JUDGE, RAICHUR

O.S. No. : 87/2020

Plaintiff : M/s. Sadhguru Cotton Ginners, Manchlapur Road, Raichur, Rep. by its Proprietor Pankaj Kumar Patel S/o. Shivaji Patel

//Versus//

Defendant : Aruna Infra, No. 3/604, 3rd Road, Krishnapuram, Tadipatri-515411, Andhra Pradesh, Rep by it Prop : Pocham Reddy Aruna.

CLAIM : SUIT FOR RECOVERY OF MONEY

Whereas the Plaintiff has instituted the above suit seeking for Recovery of Money against you the defendant.

As such you Defendant are hereby directed to appear in this court in person, or by a pleader duly instructed, on the 13th day of March, 2024, at 11 'o' Clock, in the forenoon, to showcause against the application, failing wherein the said case/suit will be heard & decided in accordance with law in your absence by placing you Ex-parte.

Given underhand & seal of the Court this the 8th Day of Feb. 2024

// By order of the Court //

AVANEESH TARANATH Advocate RAICHUR	Chief Ministerial Officer, Civil Court & JMFC Court, RAICHUR

THE GOOTY – CO- OPERATIVE TOWN BANK LTD.,

GOOTY. HO. 8-876- ATP MAIN ROAD, GOOTY – 515 401,ANANTAPUR (DIST)

Appendix IV (Rule 8(1)

Whereas

Possession Notice for Immovable Properties

The Undersigned being the authorized officer of the Gooty Co-Op Town Bank Ltd., Gooty under the securitization and reconstruction of Financial assets and Enforcement of Security interest Act, 2002 and in exercise of the powers conferred under section 13 (2) and read with rule 3 of the security interest (Enforcement) Rules 2002 issued a Demand Notice Calling upon The Barrowers to repay the loan amount as given below within 60 days from the date of the notice.

S. No.	Loan No.	Name of the Borrower	Schedule of Property	Date of Demand Notice 13(2)	Amount Due As On 12.02.2024 Charges Extra
1.	HCL-133	Sri N. Jaya Chandra S/o Subba Ramaiah, # Turakapalli, Gooty 515 401	**BOUNDED BY:** EAST : Plot No.56 WEST : Plot No.54 NORTH : Road SOUTH : Open Place belongs to Venkata Ranga Reddy **SITE AREA** East-West : 33 fts or 10.01 mts North- South : 40 fts or 12.14 mts **PLINTH AREA:** 146.66 sq yards or 1320 sq fts **Sy No. 294/A,294/B & 294/C**	30-11-2023	Rs.23,98,385/-
2.	HCL-202	Smr.D Annapurana W/o D Rajashekhar, #1-654/C Near Model School Gooty 515 401,	**BOUNDED BY:** East :30 Ft Road West.Open Pleace Belogns to Sreeramulu North:Plot No.130 South: Plot No.129 **SITE AREA:** 1. East - West:40 Fts or 12.13 Mtrs North - South : 27 fts or 08.20 Mtrs , **PLINTH AREA:** 120 Sq Yards. or 880 Sq Feet's **Sy No.554**	30-11-2023	Rs.14,42,475/-
3.	HCL-108	Sri P Partha Sarathi Reddy S/o P Surya Prakash Reddy, #8/1145 Near Rtc Bus Stand Gooty 515 401	**BOUNDED BY:**East :NH-44 Road West : Plot No.25 North : RTC Compound South : Open Place belongs to YoganandReddy **SITE AREA:** East - West. 76 fts or 23.05 Mtrs, North - South : East Side.22 fts or 6.67 Mtrs West Side: 31 fts or 10.01 mtrs. **PLINTH AREA :** 223.77 Sq Yards. or 1292 Sq Feet's **Sy No.473**	30-11-2023	Rs.24,06,490/-
4.	HL-3022	Smt K Fathima Bee W/o K Sradar, #3-255, Kamatatam Street, Gooty 515 401.	**BOUNDED BY:** East :Rastha West : House Belongs to Allabakash North : House Belogns to Hussian Sab South : House belongs to D Allabakash, **SITE AREA** : East - West. 33 fts or 10.01 Mtrs, North - South : 18 fts or 05.46 Mtrs, **PLINTH AREA** : 66 Sq Yards. or 954 Sq Feets **Sy No.570.**	30-11-2023	Rs.3,95,069/-
5.	HL-3208	Sri K Surya Naryana Reddy S/o K Obula Reddy, #7/1874 A Maruthi Nagar Gooty, 515 401.	**BOUNDED BY :** East : Govt Open place West : Road North : PLOT No.189 South : Road, **SITE AREA :** East - West: North Side : 56.50 fts, South Side : 42fts, North - South : East Side: 21 fts West Side:33 fts, **PLINTH AREA :** 147.75 Sq Yards. or 1390 Sq Feet's **Sy No.587/2**	30-11-2023	Rs.7,64,384/-
6.	HL-3204	Sri D Ramanjineyulu S/o D Narasimhulu, #7-1273, Tadipatri Road, Gooty 515 401.	**BOUNDED BY :** East :House Belongs to M Venkatesu West : Open Belongs to Marenna North : Open Place Belogns to Marenna South : Road, **SITE AREA** : East - West.20 ¼ fts or 06.14 Mtrs, North - South : 33 fts or 10.01 Mtrs, **PLINTH AREA** : 75.16 Sq Yards. or 676.5 Sq Feet's **Sy No.574**	30-11-2023	Rs.10,59,969/-
7.	HL-2934	Sri A Ramanjineyulu S/o A Subbaiah, #7/1438, Jangala Colony Gooty, 515 401.	**BOUNDED BY:**East :House Belongs to Sunkanna, West : House Belongs to Sreeramulu North : House Belogns to G Madhavi South : Road, **SITE AREA:** East - West.44 ½ fts or 04.40 Mtrs, North - South : 37 fts or 11.38 Mtrs, **PLINTH AREA** : 59.61 Sq Yards. or 914 Sq Feet's **Sy No.582/A**	30-11-2023	Rs.4,16,382/-
8.	HCL-92	Sri J Vijaya Kumar S/o Samuel Satya Raju, #9/150, Near Horeb Church Gooty R.S 515 402.	**BOUNDED BY:** East :Open Place Belongs to T Polanna West : Road, North : House Belogns to Kamarbegum South : Rastha **SITE AREA** : East - West. 47.6 fts or 14.11 Mtrs, North - South : 17 fts or 05.15 Mtrs, **PLINTH AREA :** 89 Sq Yards. or 809 Sq Feet's **Sy No.211/C.**	30-11-2023	Rs.25,15,821/-
9.	Bo HL-340	Sri P V Sreenivasulu S/o P Thimmappa, #19/1309, Near Sudda Factory Gooty RS. 515 402.	**BOUNDED BY:** East :Road, West : House Belongs to Thimmappa, North : House Belogns to Thimmappa South : Road, **SITE AREA** : East - West.18 fts or 05.46 Mtrs, North - South : 28 fts or 08.49 Mtrs. **PLINTH AREA :** 56 Sq Yards. or 504 Sq Feet's **Sy No.206**	30-11-2023	Rs.7,43,762/-
10.	Bo HL-231	Sri N.P Rama Prasad S/o N.P Chowdappa, #18/196, Bandimotu street Gooty RS. 515 402.	**BOUNDED BY:** East :School West : Rastha North : Sandu Rastha South : Open Place Belongs to Jaleelsab **SITE AREA** : East - West.18 fts or 05.46 Mtrs, North - South : 48 fts or 14.56 Mtrs **PLINTH AREA :** 96 Sq Yards. or 477 Sq Feet's **Sy No.232/C**	30-11-2023	Rs.4,72,887/-
11.	Bo HL-154	Sri C Venkata Krishna S/o C Narayana, #7/176, SS Palli Gooty Rs, 515 402.	**BOUNDED BY:** East :Road West :House Belongs to Naramma North : SS Palli Road South : House Belongs to Nagaveni & Sivashankar, **SITE AREA** : East - West.24 fts or 07.28 Mtrs, North - South : 87 fts or 26.40 Mtrs, **PLINTH AREA :** 232 Sq Yards. or 1944 Sq Feet's **Sy No.216/A2**	30-11-2023	Rs.6,30,036/-
12.	HCL-127	Sri G Shiva Shankar S/o G Mastanappa, #1-335 Chtenepalli Gooty Rs, 515 402.	**BOUNDED BY**: East :Plot No.41 & 42 West :Road North :Plot No.23 South : Plot No.26, **SITE AREA** : East - West.44 fts or 13.34 Mtrs, North - South : 30 fts or 09.01 Mtrs **PLINTH AREA :** 146.66 Sq Yards. Or 1320 Sq Feet's **Sy No.194/B & 191/A**	30-11-2023	Rs.15,69,131/-
13.	HCL-117	Sri M Veerasuresh S/o M Lakshmi Narayana, #9/137 Bandimotu Street Gooty RS.515 402.	**BOUNDED BY:** East :20Ft Road West :Plot no.7/A North :18 ft Road South : Plot No.14/A, **SITE AREA** : East - West.33 fts or 10.01 Mtrs, North - South : 66 fts or 20.03 Mtrs **PLINTH AREA :** 242 Sq Yards. Or 2178 Sq Feet's **Sy No.191/A**	30-11-2023	Rs.29,72,050/-
14.	OD -33	S.Kantha Raju S/o S Siddappa, #12/3/921, Vidyuth Nagar Anantapur, 515 001.	**BOUNDED BY:** East :House Belongs to Narasimha Reddy West :Plot no.17 North : Sy No.282 Land South : Road **SITE AREA** : East - West. 35.60 fts or 10.85 Mtrs, North - South : 58.60 fts or 17.86 Mtrs **PLINTHAREA:** 311.11 Sq Yards. Or 2030 Sq Feet's **Sy No.271/1, 278/2, 282/2C1**	30-11-2023	Rs.20,84,335/-
15.	HL-3393	Sri P Ghouse Moddin S/o P Yaseen Sab, #7/1-633-1, Indira Nagar Ananatapur 515 001	**BOUNDED BY:** East :Open Place Belongs to Alfred West : House Belongs to Sabaratnamma North : Road South : Hut Belongs to Marim bee, **SITE AREA :** East - West.27 fts or 08.19 Mtrs, North - South : 15 fts or 04.55 Mtrs **PLINTH AREA:** 45 Sq Yards. Or 405 Sq Feet's. **Sy No.94 & 95**	30-11-2023	Rs.13,29,413/-
16.	HL-3032	Sri Sk Basha Khadri S/o Abdul Latheef #20/182 Hanumesh Nagar Guntakal 515 801	**BOUNDED BY:** East : House Belongs to Dharmaraju West : Road North : House Belongs to Nabisha khadri South : House Belongs to Nawaz Khan, **SITE AREA : Item No.1** East - West. 24 fts or 07.31 Mtrs, North - South : 21 fts or 6.40 Mtrs **Item No.2.** East - West. 24 fts or 07.31 Mtrs, North - South : 21 fts or 6.40 Mtrs. **PLINTH AREA:** 96.00 Sq Yards. Or 504 Sq Feet's **Sy No.450/B**	30-11-2023	Rs.6,61,394/-
17.	Bo HL-342	Smt BRE Mary W/o B Philips #6/118-d Bhagya Nagar Guntakal 515 801	**BOUNDED BY:** East : Balance Place West : House Belongs to Babu Sab North : House Belongs to Rasool Bee South :Road **SITE AREA** : East - West.13 ½ fts or 04.05 Mtrs, North - South : 30 fts or 09.14 Mtrs, **PLINTHAREA:** 45.33 Sq Yards. Or 408 Sq Feet's **Sy No.143/H**	30-11-2023	Rs.5,84,394/-
18.	HL-2587	Sri M. Mastan S/o M. Hajipeera # 20/305, Near Masthanaiah Darga Guntakal-515 801	**BOUNDED BY:** EAST: House belongs to Hanifa Bee, WEST: House belongs to Bhagi sab, NORTH:House belongs to masthan sab, SOUTH: Road **SITE AREA:** East-West : 18 fts or 5.48 mtrs, North-South: 15 fts or 4.57 mtrs **PLINTH AREA :** 30 sq yrds or 270 sq fts **Sy.No. 476/A3**	30-11-2023	Rs.4,31,127/-
19.	Bo HL-389	Smt S Shareefa Begum W/o S Basha, #9/32 Hanumesh Nagar Guntakal 515 801	**BOUNDED BY:** East : House Belongs to prabhakar West : House Belongs to Abdul Gani North : House Belongs to Chandra Shekhar& 6 ft Road South :6 ft Road **SITE AREA** : East - West.22 fts or 06.71 Mtrs, North - South : 71 fts or 21.655 Mtrs. **PLINTH AREA:**173.55Sq Yards. Or 1562Sq Feet's **Sy No.443/B-1**	30-11-2023	Rs.17,85,665/-
20.	HL-3112	Sri D. Hanumanthappa S/o Pedda Mallappa #18/406 ACS Mill Area Block Guntakal 515 801	**BOUNDED BY:** East : House Belongs to Chakali Obulamma West : Rastha North: Hut Belongs to Obulamma South :Road **SITE AREA** : East - West.20 fts or 06.09 Mtrs, North - South : 40 fts or 12.19 Mtrs, **PLINTH AREA:** 88.88 Sq Yards. Or 800 Sq Feet's **Sy No.269/A-1**	30-11-2023	Rs.9,59,839/-
21.	Bo HL-131	Sri V Paramdama Chowdary S/o V Nagappa #5-490 Pathapeta Uravakonda 515 822	**BOUNDED BY**: East : House Belongs to K Narasappa West :Road North:House Belongs to KB Basappa South : Open Belongs to V Suvarnamma, **SITE AREA** : East - West.32.04 fts or 09.72 Mtrs, North - South : 31 fts or 09.30 Mtrs, **PLINTH AREA:** 111.6 Sq Yards. Or 1004 Sq Feet's, **Sy No.453/M1**	30-11-2023	Rs.16,65,596/-
22.	HL-3250	Sri G.Pullaiah S/o G.Narayana # 9/12, Tharimela Road, Kalluru R.S. - 515774	**BOUNDED BY:** East : 10feet Road West : House belongs to Pulla Reddy North: Plot No. 5 South : Plot No. 7 **SITE AREA** : East - West. 40 fts or 12.200 Mtrs, North - South : 22 fts or 6.70 Mtrs, **PLINTH AREA:** 97.77 Sq Yards. Or 880 Sq Feet's. **Sy No.289/2**	30-11-2023	Rs.7,66,993/-
23.	HL-3545	Sri M Noor Basha S/o M Abdul Rawoof #1-2593-A Nehuru Nagar Pamidi 515 774	**BOUNDED BY:** East : Road West : Masjid Patti North: Plot Of Sunitha South: My Place, **SITEAREA :1.**East - West. North Side.54 ½ fts or 16.62 mtrs, **2.**East - West. South Side.51 ½ fts or 15.70 fts or Mtrs, North-South : 12 ¼ fts or 03.73 Mtrs **PLINTH AREA:** 72.13 Sq Yards. Or 649 Sq Feet's.**Sy No.806**	30-11-2023	Rs.10,29,679/-
24.	HL-3371	Sri P Lakshmi Naryana S/o P Kambanna #5-195 Kota Street Pamidi 515 775	**BOUNDED BY :** East : Road West : House Belongs to Vannappa North : Open Place Belongs to Nagaraju South : House Belongs to Somanatha Reddy, **SITE AREA :** East - West.35 fts or 146.29 Mtrs, North - South : 12 fts or 03.65 Mtrs, **PLINTH AREA:** 146.29 Sq Yards. Or 1313 Sq Feet's.**Sy No.993/A**	30-11-2023	Rs.12,19,721/-
25.	HCL-146	Smt A Savitri W/o A Govinda Rajulu #1-114 RTC Busstand Pamidi 515 775	**BOUNDED BY:** East : Plot No.35 West : Road North: Plot No.22 South : Plot No.24, **SITE AREA :** East - West.54 fts or 16.47 Mtrs, North - South : 35 fts or 06.100 Mtrs, **PLINTH AREA:** 120 Sq Yards. Or 1890 Sq Feet's **Sy No.171/2**	30-11-2023	Rs.19,23,387/-
26.	HCL-147	Smt A.Nagaveni W/o A Venkata Ramana, #1-114 RTC Busstand Pamidi 515 775	**BOUNDED BY:** East : Plot No.34 West : Road North: Plot No.23 South : Plot No.25, **SITE AREA** : East - West.54 fts or 16.47 Mtrs, North - South : 20 fts or 06.100 Mtrs, **PLINTH AREA:** 120 Sq Yards. Or 1080 Sq Feet's. **Sy No.153/B2&152/3**	30-11-2023	Rs.18,98,280/-
27.	HCL-96	Sri V Adi Narayana S/o V Vannurappa #1-2578 Nehru Nagar Pamidi 515 775	**BOUNDED BY:** East : Road West : Plot No.65 North: Plot No.57 South : Plot No.55, **SITE AREA** : East - West.33 fts or 10.065 Mtrs, North - South : 26.50 fts or 08.082 Mtrs, **PLINTH AREA:** 97 Sq Yards. Or 874 Sq Feet's . **Sy No. 844/C ,845/B, 805, 806 & 807**	30-11-2023	Rs.7,69,030/-
28.	Bo HL-379	Sri M Ramamohan S/o M Laluswamy, #7/207/A, SS Palli Gooty Rs, 515 402.	**BOUNDED BY:** East :Plot No.23 West : Plot No.21 North : Road South : Road, **SITE AREA** : East - West.20 fts or 06.06 Mtrs, North - South : 54 fts or 16.38 Mtrs, **PLINTH AREA :** 120 Sq Yards. or 430 Sq Feet's **Sy No.215/A**	30-11-2023	Rs.8,94,703/-
29.	Bo HL-183	Sri K Sreenivasulu S/o K Chennappa, #19/1697/B, Sundaraich Colony, Gooty Rs, 515 402.	**BOUNDED BY:** East :Plot No.67 West :Plot No.65 North :Plot No.92 South : Public Road, **SITE AREA** : East - West.16 ½ fts or 05.05 Mtrs, North - South : 40 fts or 12.12 Mtrs, **PLINTH AREA** :73.33 Sq Yards. or 660 Sq Feet's **Sy No.203/C**	30-11-2023	Rs.1,61,697/-
30.	Bo HL-437	Sri. Patan Shafeer Khan S/o P Yusuf Khan #6-4767-D Dmm Gate Road Guntakal 515 801	**BOUNDED BY:** East : House Belongs to Mahaboob Peera West : House Belongs to Basheer North : Schedule C Belongs to Shahid Khan South :Road, **SITE AREA** : East - West.15 fts or 04.57 Mtrs, North - South : 28 fts or 08.53 Mtrs, **PLINTHAREA:** 46.66 Sq Yards. Or 840 Sq Feet's **Sy No.146/B**	30-11-2023	Rs.5,06,051/-
31.	HCL-52	Sri D Rahamath Begum W/o D Bahadur #18-88-1 Opp Mastanaiah Dargha Street Guntakal 515 801	**BOUNDED BY:** East : Open Place Belongs to Haji Peera West :Hut Belongs to Driver Baba North: RoadSouth :House Belongs to Khasim Swamy, **SITE AREA** : East - West.15 fts or 04.57 Mtrs, North - South : 45 fts or 13.71 Mtrs, **PLINTH AREA:** 75 Sq Yards.or 675 Sq Feet's **Sy No.476/A1**	30-11-2023	Rs.7,62,619/-
32.	HL-2923	Smt N Padmavathi W/o N Rama Krishna #6/200 Near Sbi Kalluru R.S 515 774	**BOUNDED BY:** East : Plot No.157 Subba Reddy Hut West :Plot No.155 Nallappa House North:Plot No.153 Sreeramulu House South : 20ft Road, **SITE AREA** : East - West.20 fts or 06.100 Mtrs, North - South : 33 fts or 10.065 Mtrs **PLINTHAREA:** 73.33 Sq Yards. Or 660 Sq Feet's. **Sy No.171/2**	30-11-2023	Rs.1,38,724/-
33.	HL-3183	Sri C Babaiah S/o C Rasool Sab #18-88-78 Mahaboob Nagar Colony Guntakal 515 801	**BOUNDED BY:** East : Open Place West : House Belongs to Linganna North: Road South :Open Place Belongs to Krushid Begum, **SITE AREA** : East - West.20 fts or 06.09 Mtrs, North - South : 55 fts or 16.75 Mtrs , **PLINTH AREA:** 122.22 Sq Yards. Or 1100 Sq Feet's **Sy No.473/B1**.	30-11-2023	Rs.4,22,663/-
34.	HL-2924	1.Sri S Masood Vali S/o S Peera Ahammad 2.Smt S Khaja bee W/o S Masood Vali #8-10, Near RDT Office Kalluru R.S 515 774	**BOUNDED BY:** East : Road West : Anjineya Swamy Inamu North: Place Of Shafi South : Plot No.9 **SITE AREA** : East - West.39 fts or 11.895 Mtrs, North - South : 11 ¼ fts or 03.5 Mtrs **PLINTHAREA:** 48.70 Sq Yards. Or 438 Sq Feet's. **Sy No.186**	30-11-2023	Rs.1,46,613/-
35.	HL-3030	Smt A Sabira W/o A Mahaboob, #1/1107, Janda Street Gooty - 515 401.	**BOUNDED BY:** East :House Belongs to Meeramoddin, West : House Belongs to Farkruddin North : Road South : Road **SITE AREA**: East - West.6 fts or1.97 mtrs 10fts or 03.03 Mtrs, North - South : 09.6 fts or 2.8 mtrs and 12 fts or 03.64 mtrs **PLINTH AREA** : 80.01 Sq Yards. or 1156 Sq Feet's Sy No.570/1	30-11-2023	Rs.2,25,113/-
36.	HL-3397	Sri Mahammad Wazeed Chowdary S/o Dawood Hussian, #7/1872 /E8, Jangala Colony, Tadipatri Road Gooty, 515 401.	**BOUNDED BY:** East :Road West : Plot No.57 North : Plot Nop.71 South : Plot No.69, **SITE AREA** : East - West.40 fts or 12.02 Mtrs, North - South : 33 fts or 10.01 Mtrs **PLINTH AREA** :146.66 Sq Yards. or 1320 Sq Feet's **Sy No.587/2**	30-11-2023	Rs.11,40,519/-

The Borrower having failed to repay the amount notice hereby given to the borrower and the public in general that the undersigned has taken possession of the property described herein above in exercise of the powers conferred on him under section 13 (4) of the said Act. Read with rule 8 of the said Rules of the day of 29th January 2024. The borrower in particulars and public in general use here by caution not to deal with the property and any dealing with property will be subjected to the charge of the Gooty - Co- Op Town Bank Ltd, Gooty for an amount stated above with further interest and cost. All the part and parcel of the building property fully described above with in the limits of Gooty Municipality / Pamidi Grama Panchaythi and Guntakal Municipality within the Sub - Registration district of Gooty / Pamidi / Guntakal /Uravakonda and Anantapur Registration District of Anantapur.

Date : 12.02.2024
Place : Gooty

Sd/- Authorized Officer, The Gooty Co-Operative Town Bank Ltd Gooty.,